క్లుప్తంగా

నేడు ఇంటర్వ్యూలు

సిరిసిల్లటౌన్: నేతాజీ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ ×టెక్ బ్రిక్స్ ఐటీ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మన్ జూపల్లి పృథ్వీధర్ రావు, ప్రిన్సిపల్ రేశం శ్రీకాంత్, గురువారం ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఏదైనా డిగ్రీ పాసై ఉండాలని, టైపింగ్‌లో నైపుణ్యం ఉండాలని తెలిపారు. 25 ఏళ్లలోపు వయస్సు ఉండాలని సూచించారు. విద్యార్థులను టైపింగ్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలవరకు ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు. రెండు బయోడెటా ఫారాలతో నేతాజీ డిగ్రీ కళాశాల, ఆటోనగర్ సిరిసిల్లలో హాజరుకావాలని కోరారు.

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

గంభీరావుపేట: వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని మూడు నెలలకు సరిపడా రేషన్ బియ్యాన్ని ఒకేసారి సరఫరా చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండలకేంద్రంలో బీజేపీ నాయకులు గురువారం ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షుడు కోడె రమేశ్, నాయకులు గంట అశోక్, నాగరాజుగౌడ్, బోయన్నగారి శ్రీనివాస్, దేవేందర్ యాదవ్, శ్రీనివాసచారి, మంద శ్రీనివాస్, నర్సింలు, జమున, చంద్రం యాదవ్, దేవరాజు, నవీన్, అంజన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

యాదవులు ఐక్యంగా ఉండాలి



మాట్లాడుతున్న దేవేందర్ యాదవ్

గంభీరావుపేట: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవుల ఐక్యంగా ఉండి సత్తా చాటాలని యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొక్కు దేవేందర్‌యాదవ్ అన్నారు. మండలంలోని కొత్తపల్లిలో త్వరలో నిర్వహించనున్న యాదవుల శంఖరావ సభకు సంబంధించి గురువారం ముచ్చర్లలో సన్నాహక సమావేశం నిర్వహించారు. సభకు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు. యాదవ సంఘం నాయకులు మల్లేశం, పెద్దవేని వెంకటి, కృష్ణకాంత్, మల్లేశం, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో చేరాలి

ఎల్లారెడ్డిపేట: విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కళాశాల అధ్యాపకులు అన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు గురువారం రాచర్ల తిమ్మాపూర్, ఎల్లారెడ్డిపేట, బండలింగంపల్లి గ్రామాల్లో సర్కార్ కళాశాలలో చేర్పించాలని ప్రచారం చేశారు. ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు సకల వసతులు కల్పిస్తున్నాయన్నారు. మొదటి రోజు 15 నూతన ప్రవేశాలు తీసుకున్నారు. అధ్యాపకులు వాసరవేని పర్శరాములు, క్యాతం సత్యనారాయణ, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, శ్రీను, రవిచంద్ర, గంగాధర్, సౌమ్య, గౌతమి పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల పూజలు



బోయినపల్లి: మండలంలోని తడగొండ సాయిబాబా ఆలయంలో కాంగ్రెస్ మండల నాయకులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం అన్నదానం చేశారు. ప్యాక్స్ చైర్మన్లు వెంకట్రామారావు, సురేందర్‌రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్, ఏఎంసీ చైర్మన్ ఎల్లేశ్‌యాదవ్, సెస్‌డైరెక్టర్ కొట్టెపెల్లి సుధాకర్, మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, భీంరెడ్డి మహేశ్‌రెడ్డి, జంగం అంజయ్య, ఉయ్యాల శ్రీనివాస్, ఎండీ.హుస్సేన్, సంబ లక్ష్మీరాజం, ఏనుగుల కనుకయ్య తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

తంగళ్లపల్లి: మండలంలోని మండేపల్లిలో వాన కురియడంతో ఇంటి స్లాబ్ కూలింది. బుధవారం రాత్రి వాన కురియడంతో తమ ఇంటి స్లాబ్ కూలిందని బాధితుడు మామిండ్ల బాబు తెలిపారు. తమకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని అల్మాస్‌పూర్ శివారు మల్లికార్జున స్వామి ఆలయం వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. వీర్నపల్లి మండలకేంద్రానికి చెందిన కరికె నవీన్, తన బైక్‌పై పవిత్ర, మమత ఇద్దరితో కలిసి ఎల్లారెడ్డిపేట నుంచి వీర్నపల్లికి వెళ్తున్నారు. అదే సమయంలో అడవిపదిరకు చెందిన పంబాల రవీందర్ ద్విచక్రవాహనంపై ఎల్లారెడ్డిపేటకు వెళ్తుండగా రెండు బైక్‌లు అల్మాస్‌పూర్ శివారులో ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలయ్యా యి. ఇందులో నవీన్, పవిత్ర పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించారు.

సూచిక బోర్డులేవి?

• ప్రమాదకరంగా మూల మలుపులు • తరచూ ప్రమాదాలు
• పట్టించుకోని అధికారులు • సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి



బోయినపల్లి పాత సెస్ కార్యాలయం వద్ద ప్రమాదకరంగా మూలమలుపులు

బోయినపల్లి: పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ పరిధిలోని ప్రధాన రహదారుల్లో మూలమలుపులు ప్రమాదకరంగా మారుతున్నాయి. మండలకేంద్రం నుంచి వేములవాడ, బూర్గుపల్లి నుంచి కోరెం, తడగొండ నుంచి మల్కాపూర్, బోయినపల్లి నుంచి విలాసాగర్, మర్లపేట వెళ్లే రహదారుల్లో పలుచోట్ల మూలమలుపులు ప్రమాదకరంగా మారాయి. బోయినపల్లి పోస్టు ఆఫీసు, యూనియన్ బ్యాంకు, పాత సెస్ కార్యాలయం వద్ద ఉన్న మూలల పరిసరాల్లో ఎదురుగా వాహనం వస్తే తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ప్రయాణికులు తెలపుతున్నారు. ఇక్కడ రెండు వాహనాలు ఎదురుగా వస్తే అవి వెళ్లడానికి చాలా సమయం పడుతుంది. ఒక వాహనం వెనక్కి తీసుకుంటే మరో వాహనం ముందుకు వెళ్లే పరిస్థితి నెలకొంది. ఇక్కడ పలుసార్లు ప్రమాదాలు జరిగిన సంఘటనలున్నాయి. బోయినపల్లి యూనియన్ బ్యాంకు మూలవద్ద స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని తెలుపుతున్నారు. మర్లపేట పాలకేంద్రం పరిసరాల్లో ఉన్న మూలమలుపు చాలా ప్రమాదకరంగా మారింది. దీంతో వాహనం ఎదురుగా వచ్చేదాకా తెలియని పరిస్థితి. తడగొండ నుంచి మల్కాపూర్ వెళ్లే దారిలో పలుచోట్ల మూలమలుపులు ఉన్నాయి. విలాసాగర్ గ్రామంలోనూ పలుచోట్ల మలుపులు ఉన్నాయి.

సూచికలు కరువు

బీటీరోడ్ల వెంట ఉన్న మూలమలుపుల వద్ద పంచాయతీరాజ్ విభాగం వారు ఎలాంటి ప్రమాద సూచికలు ఏర్పాటు చేయడం లేదు. దీంతో రాత్రిపూట వాహనదారులు సూచిక బోర్డులు లేక ఇక్కట్లు పడుతున్నారు. మండలకేంద్రంలో నల్లగొండ భగవంతం మూల వద్ద గతంలో ఓ లారీ విద్యుత్‌స్తంభాన్ని ఢీకొనడంతో అది విరిగిపోయింది. ఇక్కడ ప్రమాద సూచికలు లేకపోవడంతో ప్రమాదం జరిగిందని పలువురు వాపోతున్నారు. ఇంజినీరింగ్ అధికారులు స్పందించి మూలమలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేయాలని పలువురు కోరుతున్నారు.

సూచిక బోర్డు ఏర్పాటు చేయాలి



మండలంలోని పలు గ్రామాల్లో పలుచోట్ల మూలమలుపులు ఉన్నాయి. ఎలాంటి ప్రమాద సూచికలు, హెచ్చరిక బోర్డులు లేవు. కరీంనగర్ వెళ్లే దారిలో మర్లపేట పాలకేంద్రం వద్ద మూల డేంజర్‌గా ఉంది. పంచాయతీరాజ్ అధికారులు మూలమలుపుల వద్ద సూచికలు ఏర్పాటు చేయాలి.
– నల్లగొండ అనిల్, బోయినపల్లి

స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలి



మూల మలుపుల వద్ద వాహనాలు వేగంగా వెళ్తున్నాయి. బోయినపల్లి యూనియన్ బ్యాంకు పరిసరాల్లోని మూలమలుపు వద్ద వాహనాల వేగ నియంత్రణ చేపట్టాలి. ఇక్కడ తరచూ ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. ఇక్కడ వేగ నియంత్రణకు స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలి.
–పెగ్గెర్ల మహేందర్, బోయినపల్లి

పేదలకు గూడు కల్పించడమే లక్ష్యం



ముస్తాబాద్: నామాపూర్‌లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న నాయకులు

ముస్తాబాద్: అర్హులైన పేదలందరికీ గూడు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం రాజిరెడ్డి అన్నారు. మండలంలోని నామాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్‌చైర్మన్ వెల్ముల రాంరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు గన్నె భానురెడ్డి, తాడెపు కొంరయ్య, పోతారం నవీన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.
ఎల్లారెడ్డిపేట: మండలంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తమకు మంజూరైన ఇళ్లను త్వరగా పూర్తి చేయాలని ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి అన్నారు. మండలకేంద్రంలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి వారు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్‌రెడ్డి, నాయకులు గంట బుచ్చాగౌడ్, రవీందర్‌రెడ్డి, చెన్ని బాబు, లింగంగౌడ్, తిరుపతిగౌడ్, రాజుకుమార్, కుమ్మరి రాజేష్, రాములు, లక్ష్మణ్, పోచయ్య, ఎల్లయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ముగిసిన నృత్య శిక్షణ



నృత్యం చేస్తున్న చిన్నారులు

సిరిసిల్లటౌన్: సమ్మర్ క్యాంపులో భాగంగా సిరిసిల్లలో లిటిల్ స్టార్ కల్చరల్ అకాడమీ కిడ్స్ సమ్మర్ స్పెషల్ డాన్స్ కోచింగ్ గురువారంతో ముగిసింది. కార్యక్రమంలో అకాడమీ వ్యవస్థాపకుడు పొందుర్తి ధర్మేందర్ ఆధ్వర్యంలో స్థానిక సూర్య రేడియంట్ స్కూల్ ప్రిన్సిపాల్ మడుపు ముత్యంరెడ్డి, మడుపు రాజురెడ్డిలు పాల్గొన్నారు.

బట్ట సంచులు వాడుదాం



ముస్తాబాద్): ప్లాస్టిక్ నిషేధిద్దాం.. బట్టసంచులు వాడుదామని తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం జాతీయ అధ్యక్షుడు మట్ట రాజేశ్వర్‌రెడ్డి కోరారు. ఈమేరకు ముస్తాబాద్‌లో బట్టసంచులు పంపిణీ చేశారు.

ఇంటి నిర్మాణం కోసం సీసీరోడ్డు ధ్వంసం



తంగళ్లపల్లి: మండలకేంద్రంలో కొందరు ఇంటి నిర్మాణానికి అడ్డుగా ఉందని సీసీరోడ్డును ధ్వంసం చేశారు. ఇది గమనించిన స్థానికులు సెక్రటరీకి ఫిర్యాదు చేశారు. గ్రామ పంచాయతీ సిబ్బంది వచ్చే సరికి మొత్తం సీసీరోడ్డు ధ్వంసం చేశారని స్థానికులు తెలిపారు. సీసీరోడ్డును ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలి



కోనరావుపేట : వెంకట్రావుపేటలో మొక్కలు నాటుతున్న అధికారులు



వేములవాడఅర్బన్: అవగాహన కల్పిస్తున్న అగ్రహారం డిగ్రీ కళాశాల విద్యార్థులు, తదితరులు

కోనరావుపేట: పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీవో శంకర్‌రెడ్డి అన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని వెంకట్రావుపేట కేశవరావు చెరువు వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాలు, పొలాల వద్ద మొక్కలు నాటాలన్నారు. ఏపీవో మంచికట్ల శ్రీనివాస్, టీఏ గణేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశం, తదితరులు పాల్గొన్నారు.
వేములవాడఅర్బన్: వేములవాడ మండలం అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శంకర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లావణ్య, శారద తదితరులు ఉన్నారు.
గంభీరావుపేట: గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా వృక్షశాస్త్ర విభాగం అధ్యాపకులు సుచరణ్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయలక్ష్మీ, అధ్యాపకులు కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పాక ధర్మపురి, వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, అధ్యాపకులు ఆంజనేయులు, శ్రావణ్, మనోహర్, మహేశ్, దీపిక, భార్గవి, కృష్ణప్రసాద్, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.
వీర్నపల్లి: మండల కేంద్రంలో ఎంపీడీవో వాజిద్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. అందరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. టీఏ గంగాధర్, ఎఫ్ఏ రాజు, కార్యదర్శి తిరుపతి మెట్‌లు ఉన్నారు.

పంటల సాగుపై అవగాహన

గంభీరావుపేట: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు–అన్నదాతలకు అవగాహన కార్యక్రమాన్ని గురువారం మండలంలోని నర్మాలలో నిర్వహించారు. వానాకాలం సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రియదర్శిని, వెంకట్రాం, మండల వ్యవసాయాధికారి సలావుద్దీన్‌లు రైతులకు అధిక దిగుబడులు సాధించే విధానాలపై వివరించారు. కార్యక్రమంలో ఏఈవోలు ప్రవీణ్, ముకుంద కుమార్, కళాశాల విద్యార్థులు నవ్య, సుభాష్, రైతులు పాల్గొన్నారు.

సన్మానం



ఎల్లారెడ్డిపేట: పదో తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు, వారి తల్లితండ్రులను మాలీస్ పటేండ్ల సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. రెడ్డి విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యేక హాస్టల్ వసతి కల్పించి వారి ఉన్నతికి సహకరించాలన్నారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. సంఘం ప్రతినిధులు నేవూరి వెంకట నర్సింహరెడ్డి, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, ముత్యాల లింగారెడ్డి, తల్లిదండ్రులు పాల్గొన్నారు

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ



పూజలు చేస్తున్న భక్తులు

ముస్తాబాద్: ముస్తాబాద్‌లో శ్రీయోగి రామన్న విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఇటీవల నూతనంగా నిర్మించిన ఆలయంలో ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలను మాదిగ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం గణపతి పూజ, హోమం నిర్వహించారు. మంటప దేవతా పూజ, మూల మంత్ర జపం, విగ్రహ మూర్తుల ధాన్యాధివాసం, మంత్ర పుష్పం తీర్థప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, నాయకులు ఎడ్ల వెంకటయ్య, చుంచు మల్లయ్య, చుంచు బాబు, దేవరాజు, బాబు, శంకర్, ఎల్లయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం

గంభీరావుపేట: మండలంలోని గోరింటాలలోని శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. నాఫ్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు బాబాను దర్శించుకున్నారు. సముద్రలింగాపూర్‌లో పెద్దమ్మ, సడవలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఆయన వెంట సెస్ మండల డైరెక్టర్ నారాయణరావు, నాయకులు రాజారాం, రామానుజాగౌడ్, ఎగదండి స్వామి, గంధ్యాడపు రాజు, మోతె రాజిరెడ్డి పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



జిల్లెల్ల చెక్ పోస్టులో వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

తంగళ్లపల్లి: మండలంలోని జిల్లెల్ల శివారులో సిరిసిల్ల–సిద్దిపేట ప్రధాన రహదారిపై బక్రీద్ పండుగ సందర్భంగా ప్రత్యేక చెక్ పోస్టు ఏర్పాటు చేయగా గురువారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. గోవులు అక్రమ రవాణా చేయకుండా వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మట్టి టిప్పర్ల పట్టివేత

ఎల్లారెడ్డిపేట: మండలంలోని గాజులపల్లి నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్లను గురువారం రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. తహసీల్దార్ సుజాత తెలిపిన వివరాలు.. మండలంలోని గాజులపల్లి నుంచి రాగట్లపల్లికు అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నారన్న సమాచారం మేరకు ఆర్ఐ శ్రావణ్ ఆధ్వర్యంలో దాడులు చేశామన్నారు. అనుమతులు లేకపోవడంతో రెండు మట్టి టిప్పర్లను స్వాధీనం చేసుకుని తహసీల్దార్ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు.



బోయినపల్లి: బోయినపల్లి గ్రామ పంచాయతీలోని 12వ వార్డులో మురుగుకాలువలో కొన్ని నెలలుగా పూడిక తీయకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యపై అధికారులకు పలుసార్లు విన్నవించినా, పట్టించుకోవడం లేదు.
–గంగిపెల్లి రాజశేఖర్, బోయినపల్లి

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
అనిల్, పంచాయతీ కార్యదర్శి, బోయినపల్లి, సెల్ నంబర్ : 8897231373

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

భూభారతితో సమస్యలు పరిష్కారం



వేములవాడ రూరల్ : కలెక్టర్‌కు సమస్యను వివరిస్తున్న మహిళ



ఎల్లారెడ్డిపేట: రాజన్నపేటలో రైతుల నుంచి దరఖాస్తులు తీసుకుంటున్న అధికారులు

• కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

వేములవాడరూరల్: మనిషికి ఆధార్ ఉన్నట్లుగా ప్రతి భూమికి భూధార్ వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట రైతువేదికలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందన్నారు. భూ సమస్యలు ఉన్న ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెవెన్యూ సదస్సులో హెల్ప్ డెస్క్, రిజిస్టర్లను, రైతుల భూసమస్యల దరఖాస్తులను పరిశీలించారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భూముల మ్యుటేషన్ సమయంలో కుటుంబ సభ్యులందరికీ తప్పనిసరిగా నోటీసులు జారీచేయాలన్నారు. భూ యాజమాన్య వివాదాలను గతంలో సివిల్ కోర్టులో మాత్రమే పరిష్కారం ఉండేదని, ప్రభుత్వం తహసీల్దార్ నుంచి సీసీఎల్ఏ వరకు రెవెన్యూ కోర్టులను మళ్లీ ప్రవేశపెట్టిందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అబుబాకర్, ఆర్ఐ బాలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.
బోయినపల్లి: మండలంలోని వరదవెల్లి, మల్కాపూర్‌లో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. తహసీల్దార్ కాలె నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజలు భూ భారతి రెవెన్యూ సదస్సులు వినియోగించుకోవాలని కోరారు. డిప్యూటీ తహసీల్దార్ భూపేశ్, ఆర్ఐ. మనోజ్ తదితరులు ఉన్నారు.
కోనరావుపేట: మండలం ధర్మారం, కనగర్తి గ్రామాల్లో గురువారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ధర్మారంలో 19 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కనగర్తిలో డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 12 దరఖాస్తులు వచ్చాయి.
తంగళ్లపల్లి: మండలంలో కస్బెకట్కూర్, నర్సింహులపల్లె గ్రామాల్లో నిర్వహించారు. రెండు గ్రామాల్లో మొత్తం 20 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ జయంత్ కుమార్ తెలిపారు. నాయబ్ తహసీల్దార్ మనోహర్ రావు, ఆర్ఐలు దినేష్, హరిప్రసాద్, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.
ఎల్లారెడ్డిపేట: భూ భారతిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సుజాత అన్నారు. రాజన్నపేటలో భూ భారతి సదస్సును నిర్వహించారు. మాజీ సర్పంచ్ ముక్క శంకర్, పాతూరి భూపాల్‌రెడ్డి, సురేందర్, రవి, బాపురెడ్డి, రాజం, దేవయ్య, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.
వీర్నపల్లి: వీర్నపల్లి,గర్జనపల్లి ఉమ్మడి గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. వీర్నపల్లి మండలకేంద్రంలో తహసీల్దార్ ముక్తార్ పాషా, గర్జనపల్లిలో డిప్యూటీ తహసీల్దార్ సివిల్ సప్లై అధికారి రజిత ఆధ్వర్యంలో నిర్వహించారు. వీర్నపల్లి 19, గర్జనపల్లి 0 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.
ఇల్లంతకుంట: భూభారతితో భూ సమస్యలు పరిష్కారమవుతాయని తహసీల్దార్ ఎంఏ ఫరూక్ అన్నారు. గాలిపెల్లి, జంగారెడ్డిపల్లెలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ సంతోష్, శశి, గాలిపెల్లి జీపీ కార్యదర్శి అనిల్, జంగారెడ్డిపల్లె కార్యదర్శి, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

టీబీ రహిత గ్రామాలుగా మార్చాలి



కోనరావుపేట: అవగాహన కల్పిస్తున్న వైద్యులు



వేములవాడ రూరల్ : పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైద్య సిబ్బంది

కోనరావుపేట: మండలంలోని గ్రామాలను టీబీ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని మండల వైద్యాధికారి వేణుమాధవ్ అన్నారు. టీబీ ముక్త్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ అనుమానితులు, టీబీ పేషెంట్లతో కలిసి ఉండేవారికి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ధూమపానం, రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, తేమడలో రక్తం రావడం, బలహీనంగా ఉండడం, గ్రంథుల్లో వాపులు తదితర లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి రావాలన్నారు. అనుమానితులుగా భావించిన 20 మంది వద్ద శాంపిళ్లను సేకరించి సిరిసిల్ల ల్యాబ్‌కు పంపినట్లు తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయితే వారికి 6 నెలలు పూర్తి ఉచితంగా మందులు అందించి పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. సూపర్‌వైజర్లు, రషీద్, మెర్సీ, సువర్ణ టీబీ హెచ్‌వీ సంతోష్ కుమార్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.
వేములవాడరూరల్ : వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లిలో టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా గురువారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో క్యాంపు నిర్వహించారు. 60 ఏళ్లు పైబడిన వారు మధుమేహం, ధూమపానం అలవాటు ఉంటే తెమడ పరీక్షతో పాటు వేములవాడ ఏరియా ఆసుపత్రిలో ఎక్స్‌రే తీయనున్నట్లు తెలిపారు. అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

తనిఖీలు

గంభీరావుపేట: గంభీరావుపేట మండల కేంద్రంలోని విత్తన, ఎరువుల దుకాణాల్లో అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. విత్తనాల సంచులను, వాటి సమగ్ర వివరాలను, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఎస్సై ప్రేమానందం, మండల వ్యవసాయాధికారి సలావుద్దీన్ పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
సిరిసిల్ల జిల్లా: ✆ 9951602934
Office mail : knrjagati@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
సిరిసిల్ల : శ్రీకాంత్ - 6281700456
వేములవాడ : నవీన్ - 7997958211
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899